మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 182 | కర్నూలు | బుధవారం జూలై 30 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ..
## పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

అమరావతి: ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. వరుస భేటీలతో మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం జులై 29) బిజీ బిజీగా ఉన్నారు.



క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హోటల్‌లో సమావేశం అయ్యారు. ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టలల్లో క్యారియర్ ఊఎంఅ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఆకాక్షించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరుణ్ భాటియా పేర్కొన్నారు.

**ఏపీలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్**

సింగపూర్‌లో ఎస్టీ టెలీమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్టీ టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా

**ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా**
**మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా**
**లోక్‌సభలో సిందూర్ అమిత్ షా ప్రసంగం**
**చిందబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్**
**ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి**

న్యూఢిల్లీ,జూలై29): పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయనుకుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిషా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులను మట్టు-బెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు.




టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మంతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు.

## ఏపిలో ఇక రేషన్ మరింత స్మార్ట్

**క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు**
**ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ**
**రేషన్ పంపిణీలో ఇక మరింత పారదర్శకత**
**మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి,జూలై29( రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు- ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు- తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్యం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదని మంత్రి నాదెండ్ల తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం కేందప్రభుత్వ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డులని పంపిణీ చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కార్డులను భరిస్తున్నాయని వెల్లడించారు. 4.72 శాతం రేషన్ కార్డు దరఖాస్తులు తిరస్కరించామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య కోటి 40 లక్షల 96వేల 86 మందికి కార్డులు ఉన్నాయని వివరించారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. ఈ కార్డులపై ఎక్కడ కూడా నాయకుల ఫొటోలు ఉండకూడదని డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే రేషన్ కార్డులో ఉంటాయని.. వీటిని డెబిట్, క్రెడిట్ కార్డు సైజుల్లో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్ బాగా కనిపించేలా రూపొందించామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సెక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఆగష్టు 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ కార్డులు అందిస్తామని ప్రకటించారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్డులు పంపిణీ చేస్తారని వెల్లడించారు. 94శాతం మందికి ఈ కేవైసీ చేశామని తెలిపారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని వెల్లడించారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మినహా అన్నిచోట్ల పంపిణీ బాగానే జరుగుతోందని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఇబ్బందులను స్వయంగా తామే వెళ్లి పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. రెండో విడతలో దీపం పథకంలో ఈరోజు వరకూ 93లక్షల 86వేల మందికి దీపం పథకం డెలివరీలు పంపిణీ చేశామని తెలిపారు. దీపం-2 పథకాన్ని లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై డైరెక్ట్‌గా వినియోగదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడానికి 4281 మంది లబ్ధిదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా డిజిటల్ వ్యాలెట్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ దీపం పథకాన్ని 30శాతం మంది ఉపయోగించుకున్నారని గుర్తుచేశారు. 2580 మంది లబ్ధిదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీపం పథకంలో 86వేల మంది లబ్ధిదారుల అకౌంట్లు- సక్రమంగా లేకపోవడంతో వారికి డబ్బులు పడలేదని.. వారి వివరాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 4516 ట్రాన్సెక్షన్‌లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని తెలిపారు.

## సైన్యం చేతులు కట్టేసి..పాక్‌తో సయోధ్య

**ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం**
**దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి**
**ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్**

న్యూఢిల్లీ,జూలై29( : ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దుతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.



## కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితి ఉందని ఎలా చెబుతారు

**ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?**
**పహల్గామ్ దాడి ముమ్మాటికీ నిఘా వైఫల్యమే**
**సిందూర్‌పై చర్చలో ప్రియాంక విమర్శలు**

న్యూఢిల్లీ,జూలై29 : జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెబుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతా సజావుగానే ఉంటే, శాంతి భద్రతలు నెలకొని ఉంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. భారత సాయుధ బలగాల సేవలు, త్యాగాలను ప్రశంసించారు. జాతీయ భద్రతపై చెక్కుచెదరని వారి సంకల్పాన్ని కొనియాడారు. పహల్గాంలో పర్యాటకులను దారుణంగా చంపారని, వివరాలు అడిగి మరీ చంపారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. భార్య కళ్లముందే శుభమ్ అనే వ్యక్తిని చంపేశారని అన్నారు. పహల్గాంలో పర్యాటకుల దగ్గర భద్రతా సిబ్బంది ఎందుకు లేరని సూటిగా ప్రశ్నించారు. పర్యాటకుల భద్రత కేంద్ర ప్రభుత్వానిది కాదా? అంటూ నిలదీశారు. ఇది నిఘా సంస్థల వైఫల్యం కాదా? అని ధ్వజమెత్తారు.

పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ప్రధాన మంత్రిదా? హోం మంత్రిదా? రక్షణ మంత్రిదా? నేషనల్ సెక్యూరిటీ- అడ్వయిజర్‌దా? ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. జాతీయ భద్రత విషయంలో తీవ్రలోపం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్‌షా చెబుతున్నారని, అయితే కశ్మీర్‌లో గతంలోనూ టీఎఆర్ఎఫ్ దాడులు చేసిందని గుర్తు చేశారు.

## రికార్డు స్థాయిలో శ్రీ మఠం హుండీ ఆదాయం..
## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 5.46 కోట్లు
## -శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు





మంత్రాలయం, జూలై 29,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదు అయిందని మంగళవారం శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం (జూన్ నెలలో ఆరు రోజులతో కలిపి )జూలై నెల 29తేదీ వరకు (35 రోజుల) హుండీ ఆదాయం రూ. 5,46,06,555లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. అలాగే 127 గ్రాముల బంగారం, 1820 గ్రాముల వెండిని భక్తులు హుండీలో కానుకులుగా సమర్పించుకున్నారని, హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిందన్నారు. అయితే మునుపెన్నుడూ కనివిని ఎరగని రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరటం, భక్తులకు శ్రీ రాఘవేంద్ర స్వామి వారి పై ఉన్న భక్తి, విశ్వాసం, నమ్మకం అని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# సంపాదకీయం

## లే ఆఫ్స్ సీజన్

రప్పా.. రప్పా.. ఇటీవల చాలా ఫేమస్ అయిన డైలాగ్ ఇది. పుష్ప2 సినిమాలోని ఈ డైలాగ్ ఇటీవల రాజకీయాల్లో వాడుతున్నారు. ఇప్పుడు ఇదే డైలాగ్ ఐటీ కంపెనీలను కూడా తాకింది. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విశ్వరూపం చూపిస్తూండటంతో ఐటీ రంగంలో అనిశ్చితి ప్రారంభమయింది. దిగ్గజాలు కూడా ఉద్యోగుల్ని భారీగా తొలగిస్తున్నాయి. ఏఐ రంగంలో నియామకాలు చేపడుతున్నాయి. లే ఆఫ్స్ చేయకుండా ఆపలేకపోతున్నామని సుందర్ పిచాయ్, సత్యనాదెళ్ల లాంటి వారు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రక్రియ ఇప్పుడు ఇండియాకూ పాకినట్లుగా కనిపిస్తోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మ్యాన్ పవర్‌లో రెండు శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియా ఐటీ రంగంలోనూ లే ఆఫ్స్ భయం ప్రారంభమయింది.టీసీఎస్ లో ఆరు లక్షలకు మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో పన్నెండు వేల మందికి లేఆఫ్స్ ప్రకటించనుంది. ఇందకు ముందే టీసీఎస్ ఓ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. అత్యధిక కాలం బెంచ్ పై ఉండే ఉద్యోగుల్ని పంపించేయాలని డిసైడ్ అయింది. బెంచ్ పై ఉండేవాళ్లు.. తమ స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేసుకునే అవకాశం కంపెనీ ఇస్తుంది. దాని ప్రకారం అప్ డేట్ చేసుకుని ఏదో ఓ ప్రాజెక్టులో చేరిపోతే ఉద్యోగం ఉంటుంది. లేదంటే పోతుంది. ఇలా వారిని ఉద్యోగాల్లో ఉంచడానికి, ఉండటానికి అన్ని అవకాశాలు కల్పించిన తర్వాతనే లేఆఫ్స్ ప్రకటిస్తున్నారు కానీ.. వర్క్ లో ఉండగా.. మెయిల్స్ పంపడం లేదు.ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఐటీ కంపెనీలు.. బెంచ్ స్ట్రెంత్ నూ ఉంచుకుంటాయి. ఒకప్పుడు మ్యాన్ పవర్ అందుబాటు తక్కువగా ఉండేది. ఇప్పుడు ఓవర్ ఫ్లో అవుతోంది. పైగా ఆటోమేషన్ , ఏఐ సాంకేతికతలు రొటీన్ టాస్క్‌ల అవసరాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్ వంటి రోల్స్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇతర సంస్థలు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ సంస్థలు లాభదాయకతను కాపాడుకోవడానికి , క్లయింట్ డిమాండ్‌లకు అనుగుణంగా ఉండటానికి ఇలాంటి లేఆఫ్స్‌ను అనుసరించవచ్చని అంచనా. సైబర్‌సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో స్కిల్ గ్యాప్ కారణంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు సీనియర్ ఉద్యోగులు, ముఖ్యంగా మిడిల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నవారు, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా రీస్కిల్ చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఏఐ , ఆటోమేషన్ ఐటీ రంగాన్ని రీషేప్ చేస్తున్నాయి. ఇది రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ అవసరాన్ని బలంగా చెబుతోంది. సంస్థలు హై-వాల్యూ సర్వీసెస్ , అధునాతన సాంకేతికతలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ దిశగా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిందే.భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ అచ్చం ఈ డైలాగ్ తరహాలోనే ఉద్యోగులను ఊచకోత కోస్తోంది. 2025లో 12,261 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది, ఇది దాని మొత్తం 6,13,069 మంది ఉద్యోగులలో 2%ని సూచిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, నైపుణ్య అసమానతలు ఈ లేఆఫ్‌లకు ప్రధాన కారణాలుగా సంస్థ చెబుతోంది. ఈ నిర్ణయం మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లపై ఎక్కువ ప్రభావం చూపనుంది, ఇది ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ప్రకారం, 12,261 ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌లు, నైపుణ్య అసమానతల కారణంగా తీసుకోబడింది. కంపెనీ గతంలో ఉద్యోగుల శిక్షణ, రీస్కిల్లింగ్‌పై గణనీయమైన పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈ చర్య అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ లేఆఫ్‌లు ప్రధానంగా మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించబడింది. ఈ నిర్ణయం టీసీఎస్ యొక్క భవిష్యత్-సిద్ధమైన వ్యూహంలో భాగంగా, ఏఐ, కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులను పెంచడానికి తీసుకున్న చర్యగా టీసీఎస్ పేర్కొంటోంది.కఠినమైన బెంచ్ పాలసీ ఈ లేఆఫ్‌లలో కీలక పాత్ర పోషించింది. కంపెనీ నిబంధనల ప్రకారం, ఉద్యోగులు ఏడాదిలో కనీసం 225 రోజులు ప్రాజెక్టులలో చురుకుగా పనిచేయాలి, బెంచ్‌పై (ప్రాజెక్టు లేని స్థితిలో) గరిష్ఠంగా 35 రోజులు మాత్రమే ఉండాలి. ఈ పాలసీని అమలు చేయడంలో విఫలమైన ఉద్యోగులను లేఆఫ్ పేరుతో తొలగిస్తోంది. ఈ విధానం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. కొంతమంది ఈ విషయంలో కోర్టును ఆశ్రయించారు. ఈ ఒత్తిడి, అనిశ్చితి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.రంగంలో కొత్త నియామకాలు 2025లో 72% తగ్గాయి. ఇది ఉద్యోగ ఆకాంక్షులకు, ప్రస్తుత ఉద్యోగులకు సవాల్‌గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అగ్ర కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్‌ను దాదాపు నిలిపివేసి, ఉన్న ఉద్యోగులను తగ్గించడంపై దృష్టి సారించాయి. ఈ పరిస్థితి ఐటీ నిపుణులలో ఆందోళనను పెంచుతోంది, ఎందుకంటే కొత్త అవకాశాలు లేకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఈ తగ్గుదల కారణంగా, ఐటీ రంగం ఒకప్పుడు రంగుల ప్రపంచంగా భావించబడిన ఆకర్షణను కోల్పోతోంది.ఆధారిత ఆటోమేషన్, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు టీసీఎస్ లేఆఫ్‌లకు ప్రధాన కారణంగా సీఈవో వెల్లడించారు. ఏఐ ఆపరేటింగ్ మోడల్స్ సంప్రదాయ ఐటీ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి. క్లయింట్ డిమాండ్‌లో సంకోచం కంపెనీలను ఖర్చు తగ్గింపు చర్యలకు ఒత్తిడి చేస్తోంది. టీసీఎస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీలో పెట్టుబడులను పెంచుతోంది, కానీ ఆశించిన ఫలితాలు రావడం లేదని సీఈవో వెల్లడించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమం అయినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందని తెలిపారు. షామియానా, ఆహ్వాన పత్రికల ముద్రణ తదితర ఏర్పాట్ల తో పాటు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ కర్నూలుఆర్డీఓను ఆదేశించారు.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు. కర్నూలు ఆర్డీఓ తో సమన్వయం చేసుకొని కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను తీసుకొని ప్రసంగం తయారు చేయాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాట్లను చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు...జాతీయ పతాకావిష్కరణ, పరేడ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాట్లను చేయాలన్నారు..పెరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని డీఎంఎచ్ఓ ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ఆగస్టు 10 వ తేదీ లోపు వ పేర్లను డిఆర్ఓ కు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్, వ్యవసాయ శాఖ, డిఎంహెచ్ఓ, సర్వ శిక్ష అభియాన్, ఇరిగేషన్, అటవీ శాఖ, పోలీస్, డిటిసి, డిఎస్ఓ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు... అదే విధంగా ఐసిడిఎస్ పిడి, సమాచార శాఖ, పశుసంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యాన వన శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఏపీఎంఐపి, డిఎస్ఓ, అగ్నిమాపక శాఖ, విభిన్న ప్రతిభావంతులశాఖ,ఈడిఎస్సి కార్పొరేషన్, ఈడి బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి,కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీఓసందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పల్లి కొత్తపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు...,

**టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు...,**
**ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు బ్రహ్మోరథం పట్టిన ప్రజలు టీటీడీపీ శ్రేణులు...,**
**ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను గజామాలలతో పూల వర్షం కురిపించి సత్కరించిన మోహన్ రెడ్డి, టీడీపీ శ్రేణులు...,**
**నెల్లూరు పల్లి కొత్తపాలెం లో టీడీపీ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్...,**
**31.60లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం...,**
**నెల్లూరు పల్లి ఎస్టీ కాలనీ లో 5 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే...,**
**కోటి 14లక్షల రూపాయల తో ఆర్ డబ్ల్యూ ఎస్ రోడ్డు పనులు...,**
**టీడీపీ లో చేరిన 40మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు...,**
**కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే...,**





కోట జూలై 29 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతోప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలిఅడుగు ద్వారఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది . దీంతో గూడూరు నియోజకవర్గంలో నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాని చాలెంజ్ గా తీసుకొని అన్ని మండల, గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు ను ప్రజలోకి తీసుకెళ్తూ నెల రోజుల నుండి ప్రజా క్షేత్రం లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం కోట మండలం లోని నెల్లూరుపల్లి కొత్తపాలెం లో టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గూడూరు నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తపేట్లు, జంజీర్లతో బాణా సంచా కాల్చుతూ ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపిస్తూ గజామాలలతో సత్కరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ జన సమూహం తో ఎమ్మెల్యే కు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి ప్రజలకు కరపత్రాను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా తెలుగుదేశం నేతలు నెలరోజుల పాటు వాడవాడకూ వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని గ్రామాల్లో ప్రతి గడపా తొక్కనున్నారు. ఏడాది పాలనలో ఏం చేశాం? రాబోయే రోజుల్లోఏమిచేయబోతున్నామో? చెప్పేందుకు ఈ కార్యక్రమం చేపట్టారనీ తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో ఎలా గాడిలో పెట్టామో ప్రజలకు తెలపనున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అమలైన కార్యక్రమాలతోపాటు గ్రామాల అభివృద్ధికి సర్కార్ ఎలా కృషి చేసిందో కరపత్రాల ద్వారా వివరించినట్లు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్?లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇందులో పాల్గొన్నీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 20 ప్రాధాన్య అంశాలు, ప్రాంతాల వారీగా అభివృద్ధిని వివరిస్తూ రెండు పేజీలతో కరపత్రం రూపొందించినట్లు చెప్పారు.నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు .నెల్లూరు పల్లి గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ నందు 5.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. నెల్లూరు పల్లి కొత్త పాలెం పంచాయతీ నందు 31.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసినట్లు తెలిపారు.నెల్లూరు పల్లి కొత్త పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కింద 25 లక్షల చెరువు పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు. ముఖ్యమంత్రి సహాయానిది కింద ముగ్గరికి 3.45 లక్షలు అందించాము.1 కోటి 14 లక్షల రూపాయలతో ఆర్ డబ్ల్యూ ఎస్ పనులు చేశామన్నారు. గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పి తప్పించుకునే ప్రభుత్వం కాదు మాది, చెప్పిన మాట ప్రకారం మా నాయకుడుచంద్రన్న పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. కాబట్టే మేమునేడు మేము ఇలా గడప గడప తురుగుతున్నాం అని అన్నారు.నెల్లూరు పల్లి కొత్తపాలెం టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి తన సొంత బంగాళ ను తెలుగుదేశం పార్టీ కార్యాలయం గా మార్చారు. నూతన హంగులు ఏర్పాటు చేసి పట్టణాలకు దీటుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం ను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ను ఏర్పాటు చేసిన మోహన్ రెడ్డినీ ఎమ్మెల్యే అభినందించారు.ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సమక్షంలో మంగళ వారం నెల్లూరు పల్లి కొత్త పాలెం లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు సభ వేదిక పై వైసీపీ మండల ఉపాధ్యక్షుడు కట్ట శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 40మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ కి రాజీనామా చేసి టీడీపీ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పసూపు కండువాలు వేసి టీడీపీ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కందల రాధాకృష్ణ రెడ్డి, పెన్నంరెడ్డి కోదండ రామిరెడ్డి, పన్న మాల శ్రీనివాసులు రెడ్డి, దేశీ రెడ్డి భాస్కర్ రెడ్డి, సీ హెచ్ వంశీ రెడ్డి, నేదురుమల్లి కిరణ్ కుమార్ రెడ్డి,వైసీపీ నాయకులు కార్యకర్తలు చేరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నల్లపరెడ్డివినోద్ కుమార్ రెడ్డి, టీడీపీ కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి చిల్లకూరు దశరథ రామిరెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పలగాటి జితేంద్ర రెడ్డి,వాక విజయ్ భాస్కర్ రెడ్డి, పల్లె మల్లు వెంకటకృష్ణ రెడ్డి, రమేష్, పాదర్తి కోటేశ్వర రెడ్డి, కోకర్ల మధుయాదవ్,మర్రిపోలయ్య,చాపల శ్రీనివాసులు, ఎంపీటీసీ నారాయణటీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ తరహాలో వైసీపీ యాప్..

### వాళ్లందరికీ సినిమా చూపిస్తానని వైఎస్ జగన్ వార్నింగ్



ఏపీ రాజకీయాల్లో రెడ్‌బుక్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేశ్ తీసుకొచ్చిన ఈ రెడ్‌బుక్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంచలనంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ కూడా రెడ్‌బుక్‌కు అడ్వాన్స్‌డ్‌గా డిజిటల్ ఉద్యమానికి సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం, కూటమి నాయకుల అండ కారణంగా ఏ అన్యాయం జరిగినా నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేసేందుకు ఒక యాప్ తెచ్చేందుకు సిద్ధమైంది. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు సమావేశమైన వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్.. ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. త్వరలోనే ఒక యావ్ తీసుకొస్తున్నామని.. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగితే వెంటనే ఆ యాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏపీలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇదే సంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మిథున్ రెడ్డి అరెస్టు బాధాకరమని అన్నారు. తమ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వేధింపులపై ఫిర్యాదుల కోసం పార్టీ తరఫున త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫలానా వ్యక్తి, ఫలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని ఆ యాప్‌లో ఫిర్యాదు చేసి, ఆధారాలు అప్‌లోడ్ చేస్తే సరిపోతుందని జగన్ తెలిపారు. ఆ ఫిర్యాదులన్నీ ఆటోమేటిగ్గా తమ డిజిటల్ సర్వర్లలోకి వచ్చేస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులకు సంబంధించిన వీడియోలు, పత్రాలు పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జగన్ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని అన్నారు. చంద్రబాబు ఏదైతే విత్తారో అదే చెట్టవుతుందని చెప్పారు.పార్టీ నిర్మాణ కార్యక్రమంలో పీఏసీ సభ్యులంతా భాగస్వాములు కావాలని వైఎస్ జగన్ కోరారు. పీఏసీ సభ్యులంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలని తెలిపారు. అంతర్గతంగా ఉన్న చిన్న విభేదాలను రూపుమాపి అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. పార్టీ కోసం కష్టపడేది ఎవరన్నదే ఇప్పుడే బయటకొస్తుం దన్నారు. పార్టీలో మంచి గుర్తింపు పొందేందుకు ఇదే మంచి అవకాశమని పేర్కొన్నారు. కార్యకర్తల విషయంలో గతంలో మాదిరిగా ఉండదని.. ఈసారి పెద్దపీట వేస్తామని తెలిపారు.

# రాత్రి వేళ గస్తీ పటిష్టం... లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు





కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు. లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు

# స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

## నామినేషన్లు ఉపసంహరించుకున్న ఇద్దరూ అభ్యర్థులు


## ఆగస్టు 1న నియామక పత్రాల అందజేత




కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. 7 మంది కార్పొరేటర్లు నామినేషన్లు వేయగా, ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ఇద్దరూ అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 5 స్థానాలకు ఐదుగురే బరిలో ఉండటంతో ఎన్నికలు ఏకగ్రీవంగా కానున్నారు. కాగా ఆగస్టు 1న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు.×బరిలో ఉన్న అభ్యర్థులు;1. అహమ్మద్ షేక్ - 50వ వార్డు 2. నారాయణ రెడ్డి ఇప్పల3. మునెమ్మ కురువ4. వెంకటేశ్వర్లు వై.5. సాంబశివ రావు చేన్నబోయిన

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి:

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): నగరంలో పారిశుద్ధ్య పనులను ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, ప్రకాష్ నగర్, రోజవీధి, ఆశోక్ నగర్, బంగారుపేట, చల్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వారానికొకసారి ప్రతి వీధిలో పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పైపులు, ఇతరత్రా ఆటంకాలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక అమలులో భాగంగా వివిధ శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లోశ్రీశ్రీ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ - కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాల సాధన అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో భాగంగా ప్రతి సంవత్సరం 15% అభివృద్ధిని సాధించేందుకు వీలుగా ఆయా శాఖల అభివృద్ధి లక్ష్యాలతో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖలు గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే 2025-26 సంవత్సరానికి నిర్దేశించబడిన నెల, త్రైమాసం, అర్ధ సంవత్సరం, సంవత్సర లక్ష్యాలను కూడా పొందుపరచాలన్నారు..అదే విధంగా జిల్లా కు నిర్దేశించిన టార్గెట్ లను మండల వారీగా విభజించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.. ఆగస్టు 8 వ తేదీ లోపు మండల స్థాయి డేటా ఎంట్రీని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..వివరాలను పోర్టల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారూ.. ప్రతినెల పనితీరు సూచికల లక్ష్యాల సాధనపై సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఏడి భారతి పోర్టల్ లో పనితీరు సూచికల లక్ష్యాలను ఏ విధంగా పొందుపరచాలన్న విధానాన్ని మార్గదర్శనం చేశారు. సమావేశంలో ఎస్ ఈ ఉమాపతి,సీఈఓ జడ్పి నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకట రమణయ్య, , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలి

## అన్ని శాఖల సమన్వయంతో ఫలితాలు సాధించాలి

## ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా.పి.కృష్ణయ్య





కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలని, అన్ని శాఖలు బాధ్యత తీసుకుని ఫలితాలను సాధించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి.కృష్ణయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తో కలిసి స్టేక్ హోల్డర్ విభాగాలతో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ అనేది చాలా ముఖ్యమని, అందులోనూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు చాలా ప్రమాద కరమని, అక్టోబర్ 2 లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం క్షేత్ర స్థాయిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే, ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఉందో అధికారులు గుర్తించాలన్నారు. పట్టణాలు, నగరాల్లో జనాభా ఎక్కువగా ఉండడం వల్ల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఒకప్పుడు గుడ్డ సంచులు, వైర్ బ్యాగ్ లతో మార్కెట్ కి వెళ్ళేవారమని, మరల పాత పద్ధతికి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్ హాల్ లు, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆస్పత్రులు, కూరగాయల మార్కెట్ లు, దేవాలయాల్లో, హోటల్స్, చికెన్ షాపులు తదితర ఎక్కువ జనాభా వచ్చే ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు..ఈ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్ లు, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులను అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు...చేనేత జౌళి శాఖ సహకారంతో మెప్మా అధికారులు మహిళా సంఘాల సభ్యులతో గుడ్డ సంచులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..అలాగే గ్రామాల్లో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు అయ్యేలా డిపిఓ, డి ఎల్ పి ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు..గ్రామ స్థాయిలో ప్రజలను ఈ అంశంలో చైతన్య పరిచేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.. ఎయిర్పోర్ట్, రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ లలో కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి అడ్వర్టైజ్మెంట్ ల ద్వారా ప్రజలను జాగృతం చేయాలని సూచించారు..సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను రవాణా చేస్తే జరిమానా వేయడం జరుగుతుందని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు వారి క్లయింట్ లకు తెలియచేయాలని సూచించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, ఓూఓఇ ల ద్వారా జ్యూట్ బ్యాగ్, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచుల ఉత్పత్తి చేసేందుకు చిన్న చిన్న యూనిట్ లు ఏర్పాటు చేసేందుకు ప్రమోట్ చేయాలని ఛైర్మన్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ షీట్స్ ఉపయోగించకుండా ప్రత్యామ్నాయంగా ఏమి ఉపయోగించాలి అని వెరిఫై చేయాలని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 2 వ తేది నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. జూన్ 5 వ తేదీ నుండి ప్లాస్టిక్ వాడకం పై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు..పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, కమర్షియల్ ట్యాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో మల్టీ డిపార్ట్మెంట్ టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి నిషేధం కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంతున్నామని కలెక్టర్ వివరించారు..సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, గనుల శాఖ డిడి రవిచంద్, డి ఎస్ ఓ రఘువీర్, డి పి ఓ భాస్కర్, డిటీసీ శాంత కుమారి, మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఏర్పాటు పట్ల అభినందనలు

## సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గఫూర్



కర్నూలు, జూలై 29 (శ్రీచక్ర): కర్నూల్ నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ శాసనసభ్యులు ఎం ఏ గఫూర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో ఒక ప్రభుత్వ కార్యాలయం లో పని నిమిత్తం రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోపాటు సభ్యులు పలువురు మీడియా ప్రతినిధులు అక్కడ ఉన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులను కలుసుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటుకు క్వార్టర్స్ కేటాయించారని చెప్పడం జరిగింది. చాలా సంతోషం అంటూ వివరాలను తెలుసుకున్నారు. అధ్యక్షులు ఆహ్వానం మేరకు ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్దకు వచ్చి కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కర్నూల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు జరగాల్సి ఉండేదని ఏ కారణం చేతనో ఏర్పాటు చేయకపోవడం జరిగిందన్నారు. ఏది ఏమైనా కర్నూల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ప్రభుత్వ క్వార్టర్స్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మంజూరు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. గతంలో రాష్ట్ర రాజధాని. కర్నూలులో ఏర్పాటు చేస్తున్న సమయంలో నిర్మాణం జరిగిందని ఈనాడు ఈ పలు ప్రభుత్వ క్వార్టర్స్ దుస్థితి అధ్వానంగా ఉన్నాయని ఏది ఏమైనా శాశ్వత ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజల కోసం ఏర్పాటు అవుతున్న ప్రెస్ క్లబ్ ఉచితంగా ఇచ్చేందుకు యంత్రాంగం ప్రయత్నించాలని ఆయన కోరారు. ప్రజా సంఘాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తీసుకొచ్చేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషిచేసిన అధ్యక్షులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా సీనియర్ పాత్రికేయులు పెద్దయ్య, చిన్న రామాంజనేయులు, సత్యనారాయణ, ఫోటోగ్రాఫర్ కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...





వెల్దుర్తి జులై 29 (శ్రీ చక్ర) : ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమనీ టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్, సుబ్బరాయుడు ,టి బలరాం గౌడ్ లు అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రం నందు మంగళవారం సుపరిపాలన ప్రభుత్వ తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 14, 15 వార్డులలోపర్యటించడంజరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి టిడిపి ప్రభుత్వం వచ్చాక ఒక సంవత్సరంలోనే ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందని అన్నారు. తల్లికి వందనం, గ్యాస్ పథకం, పెన్షన్ పథకాలు ఎంతో వైభవంగా ప్రజల చెంతకు చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు లో హైకోర్టు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం:రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్



కర్నూలు లీగల్, జులై 29(శ్రీ చక్ర) : కర్నూలు పర్యటనలో భాగంగా మంగళవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ న్యాయవాదులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదులు ఆయనను కలిసి శ్రీభాగ్ ఒప్పందంలో భాగంగా రాయలసీమ లో హైకోర్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఎప్పటినుంచో రాయలసీమ వాసులు హైకోర్టు కోరుకుంటున్నారని అదే బీజేపీ విధానం అని అన్నారు. గతంలోనే రాయలసీమ డిక్లరేషన్ లో కూడా బీజేపీ కర్నూలు లో హైకోర్టు ఏర్పాటుకు అనుకూలంగా డిక్లరేషన్ స్పష్టం చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎం. ల్. ఏ పార్థసారథి పాల్గొ న్నారు . రాయలసీమ కోరిక న్యాయమైనదని , అన్ని ప్రాంతాల అభివృద్ధి బీజేపీ విధానం అని తెలిపారు. రాయలసీమ లో అనేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రాంతాల అసమానతలు తొలగిపోవాలంటే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు





## కోట హరిజనవాడలో 3వ రోజు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం



కోట జూలై 29 (శ్రీ చక్ర): కోట మండలం కోట హరిజనవాడ నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచారం జరిగింది.సుసంపన్నమైన, పారదర్శకమైన పాలన కోసం ప్రతి అడుగూ ప్రజలతో కలిసి ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు, ఐటి,విద్యాశాఖ మంత్రివర్యులు "యువ దళపతి" నారా లోకేష్ బాబు సుపరిపాలనకు తొలి అడుగు ప్రతి గడపకి మీ ప్రభుత్వము కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 200-బూత్ కన్వీనర్ మర్రి అనిల్ ఆధ్వర్యంలోఆగస్టు 15 నుండి మహిళలకు "ఉచిత బస్సు ప్రయాణం" త్వరలో ప్రారంభం కానున్నాయి మర్రి అనీల్ వివరించారు. విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ 'తల్లికి వందనం 'సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు వసతులు అందించిన ఘనత కూటమి ప్రభుత్వం అని తెలియజేస్తూ అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే, స్థానిక నాయకులు బాధ్యతగా వ్యవహరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అందరికీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తీవలపూడి వుట్టయ్య,డమ్మాయి గిరి,పి,నీలేష్,,తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ లో జాబ్ మేళాకు విశేష స్పందన




రామచంద్రపురం, జూలై 29( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలోగల మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో వికాస ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈమేళాకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 12 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 229 మంది అభ్యర్థులు హాజరవగా 92 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేయాలని లక్ష్యంతో ప్రతివారం క్రమం తప్పకుండా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవారం జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేసిన మోడరన్ అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నారపరెడ్డి బలరాం, మోడరన్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, మోడరన్ డిగ్రీ కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ జి. మాణిక్యం, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## హసన్ బాధలో భారత సైన్యానికి సంఘీభావం

### సర్పంచ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ మహాదేవ్ కు సెల్యూట్




రామచంద్రపురం జులై 29 (శ్రీ చక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా "ఆపరేషన్ మహాదేవ్"సెల్యూట్ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పహల్గం మాస్టర్ మైండ్ ఉగ్రవాదితో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను భారత సైన్యం అంతమొందించిన నేపద్యంలో హసన్ బాద జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు గ్రాస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేయజేశారు. అనంతరం గ్రామస్థులు అందరూ స్వీట్స్ పంచుకొని సంబరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి క్రీడలకు పుట్టినిల్లు

### జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్ డి వై ఎస్ ఓ సుధీర్ కుమార్ రెడ్డి





వనపర్తి, జూలై 29(శ్రీచక్ర): వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ సుధీర్ రెడ్డి ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాస్థాయి జిల్లాస్థాయి అథ్లెట్స్ ను ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి కూడా క్రీడలకు పుట్టినిల్లు అని ఆనాటి నారాయణదాసు పిడి గారు శిక్షణలో అనేకమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించి వనపర్తికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని ఈ గొప్పతనం నారాయణదాసు గారికి చెందుతుందని కొనియాడారు అదే పరంపర కొనసాగాలని క్రీడలకు సంబంధించిన ఎలాంటి అవసరాలు సౌకర్యాలను సమకూర్చడంలో మా సహాయ సహకారాలు ఉంటాయని వారన్నారు వెనకబడ్డ వనపర్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల దేహదారుడా&ధ్యన్ని సాధించడంలో తల్లిదండ్రులు పిల్లలకు క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అప్పుడే వారు క్రీడల్లో రాణిస్తారని సూచించారు జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు ఆగస్టు మాసంలో 3,4 తేదీలలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ కొరకు వనపర్తి జిల్లా సెలక్షన్ను ఈరోజు స్థానిక డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియంలో జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సెలక్షన్ను నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ యొక్క సెలక్షన్స్ జ/14 , జ/16, జ/18 మెన్ అండ్ ఉమెన్ ఈ గ్రూప్ లలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ నందు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300 మంది అథ్లెటిక్స్ పాలు ఇవ్వడం జరిగిందని ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారుడు పాల్గొనడం సంతోషదాయకమని క్రీడాకారులను వారి తల్లిదండ్రులను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధీర్ కుమార్ రెడ్డి మోహన్లాల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ మరియు పీడీలు మంజుల రాధిక సునీత యువరాజు బసవరాజు మహేష్ శ్రావణ్ దామోదర్ స్వామి రాజశేఖర్ నరేష్ రాజప్ప నవీన్ తిరుపతి జబ్బార్ అనిత తదితరులు పాల్గొన్నారు

## ముద్ర యోజన రుణ కల్పనతో జీవనోపాధి మెరుగు పరుచుకోవాలి





రామచంద్రపురం, జూలై 29( శ్రీ చక్ర)ముద్ర యోజన రుణ కల్పన పథకం కింద చిన్న వ్యాపా రాలకు పూచికత్తులేని ఆర్థిక సహాయం పొంది జీవనోపాదులు మెరుగుపరుచుకో వాలని. రాష్ట్ర కార్మిక శాఖ మాత్యు లు వాసనీశెట్టి సుభాష్ అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి ముద్రా రుణాలు ఉన్నతి, శ్రీనిధి కమ్యూ, నిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ , ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఎంటర్ప్రైజెస్, భారతీయు రఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ,మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమం అవసరమైన శిక్షణ కౌన్సి లింగ్ అంశాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముద్ర యోజన పథకం కింద రూ. 20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలను పొందే అవకాశం ప్రస్తుతం ఉందనీ. గతంలో గరిష్ట పరిమితి రూ. 10 లక్షలు మాత్రమే ఉండేదన్నారు వ్యాపారం యొక్క అవసరాలు, వృద్ధి దశ ఆధారంగా రుణాల కల్పన తొలుతగా 50,000 నుండి 5 లక్షల వరకు ప్రారంభించి నాలుగో దశలో బ్యాంకులకు తిరిగి చెల్లించే విధానంపై నమ్మకాన్ని పెంపొందించుకుంటూ తరుణ్ ప్లస్ ద్వారా 10 లక్షల నుండి 20 లక్షల వరకు పూచీ కత్తులేని రుణం పొంద వచ్చునన్నారు.ఈ రుణాలు తయారీ రంగం,వాణిజ్యం, సేవలు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలలో నిమగ్న మైన వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు అందుబాటులో ఉంటా యని, ఈ పథకం ముఖ్యం గా మహిళా పారిశ్రామిక వేత్తలను, కొత్త వ్యాపారా లను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడిందన్నారు. డిఆర్డిఏ పిడి జై చంద్ర గాంధీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు ఉన్నతి పథకం ఎంతగానో జీవనోపాదుల కల్పనకై ఉపయోగపడు తుందన్నారు. స్త్రీ నిధి రుణం ద్వారా ఉపాధి అవకాశా లను 50 వేల నుండి రెండు లక్షల వరకు పొందవచ్చును అన్నారు కమ్యూనిటీ ఇన్వె స్ట్మెంట్ ద్వారా అంతర్గత రుణాలు పొందుతూ వ్యా పారాలను అభివృద్ధి చేసు కోవచ్చునన్నారు. ఎల్ డి ఎం కేశవ వర్మ ప్రసంగిస్తూ ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు నెలకొల్పేందుకు రుణాలు కల్పన జరుగుతుందని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన స్కీములు ద్వారా సబ్సిడీతో కూడిన రుణా లను పొంది యూనిట్లను స్థాపించుకోవచ్చునన్నారు స్వయం సహాయక సంఘా లకు రుణాల పంపిణీ ప్రక్రియను మంత్రివర్యులు చేతుల మీదుగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో దేవరకొండ అఖిల మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఏడాదిలోనే రెట్టింపు అభివృద్ధి సంక్షేమం

### కార్మిక శాఖ మంత్రి మంత్రి సుభాష్





కాజులూరు, జూలై 29( శ్రీచక్ర)ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెట్టింపు స్థాయిలో అభివృద్ధి,సంక్షేమ పాలన అందించిందని, ఇక మీదట కూడా మరింత ఉత్సాహంతో అదే పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం కాజులూరు మండలం తిప్పరాజుపాలెం, అయితపూడి గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినా కూడా రీకాల్ చంద్రబాబు కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లు దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసింది చాలక, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు పలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇంచార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి రెట్టింపు కృషితో పని చేస్తాం

### బిజేపిలో కాజులూరుకు సముచి స్థానంపై హర్షం కార్యవర్గంలో పదవులు పొందిన వారికి ఘన సత్కారం మండల బిజేపి అద్యక్షులు శివాజీ






కాజులూరు, జూలై 29(శ్రీ చక్ర)కాజులూరు మండలానికి బిజెపి అధిష్టానం సముచిత స్థానం కల్పించి బాధ్యతగల పదవులు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి రెట్టింపు ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి మండల బిజెపి శ్రేణులు అంతా కలిసి ఐకమత్యంతో పని చేస్తామని కాజులూరు మండల బిజెపి అధ్యక్షుడు శివాజీ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో కాజులూరు మండలాని ముగ్గురుకి బిజెపిలో సముచిత స్థానం కల్పించి గుర్తించినందుకు కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ హర్షం వ్యక్తం చేశారు. దీంతో శివాజీ ఆధ్వర్యంలో కాజులూరు బిజెపి శ్రేణులతో కలిసి మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొప్పున లక్ష్మి జిల్లా కార్యవ్గ సభ్యులుగా పైడికొండల రామకృష్ణ లను నియమించడం పట్ల వీరికి మండల బిజేపి శ్రేణులు కార్యకర్తలతో కలిసి వెళ్లి అభినందించారు.అనంతరం ఆయా చోట్ల పదవులు పొందిన వీరిని ఘనంగా సత్కరించారు.ఈసంర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కాజులూరు మండలంలో అతిశక్తివంతమైన పార్టీగా ఎదగడం, పార్టీ కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయడం, సేవా సమర్పణ భావముతో ప్రతి పోలింగ్ బూత్లోను కార్యక్రమాలు చేయడాన్ని పార్టీ గుర్తించడం మరింత ఇకమీదట మరింత బాధ్యత మాపై ఉందని, ఇకపై రెట్టింపు ఉత్సాహంతో మండల బిజెపి శ్రేణులంతా ఇదే స్ఫూర్తితో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతంగా తీర్చిదిద్ది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బిజెపి గెలుచుకునేలాగా సంఘటితంగా పనిచేస్తామని శివాజీ పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు జిల్లా నాయకురాలు తలాటం అమ్మాజీ పోలిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్ వి కృష్ణమాచార్యులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంధనపూడి గ్రామాభివృద్ధి నిధులు మంజూరు చేసి సహకరించాలి

### మంత్రి తండ్రి సత్యం ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులుగ్రామ సర్పంచ్ తిరుమల వేణి.

కాజులూరు, జూలై 29( శ్రీచక్ర)గ్రామ అభివృద్ధి పరంగా కీలకమైన వాటర్ ట్యాంక్ పనులు తోపాటు సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ తిరుమలవేణి సత్యనారాయణ మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరక ఈ అంశంపై మంత్రి తండ్రి సత్యం సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తిరుమల వేణి పేర్కొన్నారు. ప్రజల అవసరాలు , గ్రామాల అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా తీసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం హామీ ఇచ్చినట్లు ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే మంత్రి సుభాష్ ప్రజా సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారని కచ్చితంగా కూటమి ప్రభుత్వం బందనపూడి గ్రామ ప్రజలకు నిబద్ధతతో అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.



# ఆదాయం తగ్గిందా..లెక్కలు ఏం చెబుతున్నాయ్

విజయవాడ, జూలై 29, పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బు చలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025 ? 26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న.అయితే చంద్రబాబుఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి.ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కోట్ల దుర్వినియోగం..

ఒంగోలు, జూలై 29, ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ నివేదిక ఆగస్టు మొదటి వారం నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అట్టడుగు స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అవినీతి, నాణ్యత లేని సరఫరాలు, ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.ఈ కార్యక్రమం డిసెంబర్ 15, 2023, ఫిబ్రవరి 3, 2024 మధ్య నిర్వహించారు. వార్డు నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతను క్రీడా పోటీల ద్వారా నిమగ్నం చేయడానికి రూపొందించారు. ఇది అందరి దృష్టిని ఆకర్శించింది. ఆటగాళ్ళు, అసోసియేషన్ సభ్యుల నుండి ఫిర్యాదులు వెలువడటం ప్రారంభించడంతో వివాదం మె?దలైంది. నాణ్యత లేని కొనుగోళ్లు, స్పోర్ట్స్ కిట్‌లను సక్రమంగా పంపిణీ చేయకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి.ఈ పథకం కింద అందించిన క్రికెట్ బ్యాట్‌లు, షటిల్ రాకెట్లు, బంతులు, టీ షర్టులు చాలా తక్కువ నాణ్యతతో ఉన్నాయని, అవి ఒకే ఒక్క ఆట తర్వాత నిరుపయోగంగా మారాయని పలువురు ఆటగాళ్లు విజిలెన్స్ అధికారులకు చెప్పినట్లు సమాచారం.వైసీపీ పాలనలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని అనేక మంది ఆటగాళు పేర్కొన్నారు. ఆ ఫిర్యాదులో మాజీ క్రీడా మంత్రి ఆర్కే రోజా, మాజీ శాంంఖ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిలపై ప్రత్యేకంగా ఆరోపణలు వచ్చాయి. దీంతో క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనసాగుతున్న విజిలెన్స్ విచారణతో పాటు స్వతంత్ర శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారుజిల్లా స్థాయిలో పూర్తయిన విజిలెన్స్ విచారణ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో జరుగుతోందని శాంంఖ ఛైర్మన్ ఎ.రవి నాయుడు ధృవీకరించారు. ఆగస్టు 10 నాటికి తుది నివేదిక అందిస్తారని, రూ.60?65 కోట్ల దుర్వినియోగం బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.మిగిలిపోయిన స్పోర్ట్స్ కిట్‌లు ఏమయ్యాయో కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ కిట్‌లను కార్యక్రమం తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ చాలా మందికి అవి అందలేదని తెలుస్తోంది. విజేతల ఎంపిక సమయంలో రాజకీయ జోక్యం జరిగిందని, చివరి రౌండ్లలో వైసీపీ అనుబంధంగా ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆగస్టులో విజిలెన్స్ నివేదికలో ఏముంటుందో చూడాలి.

# 21 మందికి స్ట్రైయిట్ వార్నింగ్

విజయవాడ, జూలై 29, మీరు బాగా పనిచేస్తే..పార్టీకి మేలు. మీ పొలిటికల్ ఫ్యూచర్ బాగుంటుంది. మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం. అంటూ ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పలుసార్లు ఎమ్మెల్యేలతో భేటీ అయి..అలర్ట్ చేస్తూ..వార్నింగ్‌లు ఇస్తూ వచ్చిన చంద్రబాబు..ఇప్పుడు ఏకంగా వన్ టు వన్ మీటింగ్‌లు పెట్టుకున్నారు.ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం..ఎమ్మెల్యేల పనితీరు..వారి మీద వచ్చిన ఆరోపణలు..క్యాడర్‌కు అందుబాటులో ఉన్న తీరు..ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటిపై ఆరా తీశారట. తనకు ఉన్న ఇన్ఫర్మేషన్, గ్రౌండ్ రిపోర్ట్ ప్రకారం ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నారట. ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట.నియోజకవర్గాల వారీగా ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలపై సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నారట. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఒక్కో ఎమ్మెల్యేలతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతున్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా కాస్త వెనుకబడ్డారనుకున్న ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడుతున్నారని అంటున్నారు.బాగా పని చేస్తున్న వారిని అభినందిస్తుండటంతో పాటు..లోపాలున్న చోట మొహమాటం లేకుండా సరిదిద్దుకోవాలని చెబుతున్నారు చంద్రబాబు. కొన్ని నియోజకవర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట అంతా సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న కొందరు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు కూడా వివరిస్తున్నారు.పలువురు ఎమ్మెల్యేలకు 60 నుంచి 65 శాతం మేరకే ప్రజా సంతృప్తి ఉన్నట్లుగా రిపోర్ట్ అందడంతో వారికి స్పెషల్‌గా క్లాస్ తీసుకుంటున్నారట. ముఖ్యంగా కొత్త ఎమ్మెల్యేలకు, ఫస్ట్ టైమ్ గెలిచిన వారికి పదే పదే హితబోధ చేస్తున్నారు చంద్రబాబు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దని చెబుతూ వస్తున్నారు. ప్రజలు, కార్యకర్తలతో మమేకం కావాలని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి క్లాస్ తీసుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. తప్పవని సీరియస్ వార్నింగ్సే ఇస్తున్నారట.ఇదే సమయంలో శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను కూడా వారి ముందు పెట్టి వివరణ తీసుకుంటున్నారట. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని, అడ్డగోలుగా బిహేవ్ చేస్తే ఎవరి విషయంలోనైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. గాడి తప్పినా..పార్టీ లైను క్రాస్ చేసినా యాక్షన్ తప్పదని ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.త్వరలో మరికొందరి ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ కానున్నారు. సింగపూర్ పర్యటన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇస్తున్నా..సర్కార్ నడుపుతున్న పెద్దలుగా ఎంత బాగా పనిచేస్తున్నా..ఎమ్మెల్యేల పనితీరు చాలా కీలకమని భావిస్తున్నారట చంద్రబాబు. లోకల్‌గా ఎమ్మెల్యేకు మంచి పేరు లేకపోయినా..ఆయన పబ్లిక్‌లో ఉండకపోయినా..క్యాడర్ సమస్యలు పరిష్కరించకపోయినా.. తేడా కొట్టొచ్చని అంచనా వేస్తున్నారట. అందుకే ముందుగానే అలర్ట్ అయి ఎమ్మెల్యేలను సెట్‌రైట్ చేసే పనిలో పడ్డారట చంద్రబాబుఇప్పుడు కూడా ఎంత అలర్ట్ చేయాలో అంత అలర్ట్ చేస్తున్నామ్. ఏం సహకారం కావాలో చెప్పండి చేస్తామంటున్నామ్. అయినా కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా తిరుగుతామంటే ఇక మీ ఇష్టం. మంచి మార్కులు రాకపోతే టికెట్ కట్ చేయడానికి కూడా వెనకాడబోనని..ఇదే ఫైనల్ వార్నింగ్ చెప్తున్నారట. ఇప్పటికీ మించిపోయిందేమి లేదంటున్న బాబు..పద్దతి మార్చుకుని బాగా పనిచేయండి..మంచి ఫ్యూచర్ ఉంటదని భరోసా ఇస్తున్నారట. బాబు హితబోధతో అయినా ఎమ్మెల్యేల తీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

# 11 రోజుల పాటు దసరా

విజయవాడ, జూలై 29, విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో దసరా ఉత్సవాలు-2025కు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది దేవస్థానం. పోస్టర్ తోపాటు నవరాత్రుల ఏయే రోజు ఏ కార్యక్రమాలు చేపడతారు అనే వివరాలను వెల్లడించింది. అయితే ఈసారి 11 రోజులపాటు దసరా ఉత్సవాలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అమ్మవారిని ఆయా రోజుల్లో లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆలయ సిబ్బంది రెండునెలలు ముందుగానే ఏర్పాట్లు నిమగ్నం అవుతుంది. తాజాగా బెజవాడ కనకదుర్గ ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 దసరా మహోత్సవాలు మొదలుకానున్నాయి. అక్టోబర్ రెండు వరకు కంటిన్యూ జరుగుతున్నాయి. ఈ ఏడాది 11 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే అమ్మవారికి పట్టువస్త్రాలను సెప్టెంబర్ 29న సీఎం చంద్రబాబు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ప్రధాన పూజారి వెల్లడించారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ దుర్గమ్మ దర్శనం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆలయ ఈవో శీనా నాయక్. అక్టోబర్ 2న అనగా గురువారం విజయదశమి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణ నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు. 11 రోజులు ప్రతి రోజు సాయంత్రం నగరోత్సవాలు నిర్వహించనున్నారు. . 22న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ గాయత్రిదేవిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు కనువిందు చేయనున్నారు. 25న శ్రీ కాత్యాయినిదేవి , 26న శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం దర్శనం ఇవ్వనున్నారు. 27న శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహా చండీదేవి 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులను కనువిందు చేయనున్నారు. 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ ఒకటిన శ్రీ మహిషాసుర మర్దిగా, రెండున అనగా విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కనువిందు చేయనున్నారు. ఈ 11 రోజులు అమ్మవారు ఆయా రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆ సమయంలో అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తారని ఈవో తెలిపారు

## 1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్లు

విశాఖపట్టణం, జూలై 29, ఏపీలో రోడ్లకు మహర్దశ రానుంది.రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు.రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నిర్దేశించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారుజాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు "ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది.

# కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు

## రెడ్డమ్మకు అవకాశం...

కడప, జూలై 29, కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది.గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్.ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్

తిరుమల,ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మంగళవారం నాడు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. చాలా ముఖ్యమైన నిసార్ (నాసా- ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ ) శాటిలైట్ ను లాంచ్ చేయబోతున్నాం. ఇందులో రెండు ముఖ్యమైన పేలోడ్స్ ఉంటాయి. ఈ శాటిలైట్ ను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారని అన్నారు. జీఎస్ఎల్వీ మార్క్-2 రాకేష్ ద్వారా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నాం. బుధవారం ఉదయం 5.40 నిమిషాలకు ఈ ప్రయోగం జరగనుంది. భూ ఉపరితలం పరిశీలన, ఉపద్రవాల హెచ్చరికలు, అనేక రకాలుగా ఈ శాటిలైట్ ఉపయోగపడనుంది. 12 రోజుల్లో భూమి మొత్తము చుట్టేస్తుంది. శాటిలైట్ ద్వారా వచ్చే డేటా ను గ్లోబల్ కమ్యూనిటీ వెల్ఫేర్ కు ఉపయోగపడుతుందని వెల్లడించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్

తిరుమలఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత మంత్రి మాట్లాడుతూ సింగపూర్ లో ఏపీ బ్రాండ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి. వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినింది. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు భయపడ్డారని అన్నారు.పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతాం అంటే పూర్తిగా మద్దతు ఇస్తాం అనే ప్రయాణం సీఎం చేస్తున్నారు. 2 తేదీ గండికోటను కేంద్ర నిధులతో పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చూడతం. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో సంబంధించిన పర్యాటక ప్రాంతాలపై సమీక్ష తిరుపతి వేదికగా నిర్వహిస్తాం. తిరుపతి, శ్రీశైలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, ఎకో టూరిజం, వెల్నెస్ టూరిజం, అడ్వెంచర్స్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్ టూరిజం ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది

### 2-2తో సిరీస్ ను సమం చేస్తాం

### ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా..? లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్టు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు. గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్తానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్తానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్తానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## పిచ్ క్యూరేటర్‌తో కోచ్ గంభీర్ వాగ్వాదం

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్? లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్?ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్? మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అంతకుముందు లండన్?లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్?ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్?లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్?పై ఆఖరి మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్?లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్?గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్?లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.



## టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా




రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి. ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు. 2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.




## మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..

క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు. ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు. తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు %-% స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది. అరవింద్ మోహన్ 60 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో అజేయంగా 67 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ విజయం ఫిన్‌లాండ్‌కు 2-1 తేడాతో సిరీస్‌ను అందించింది. 39 ఏళ్ల మహేష్ తాంబే 2021లో ఫిన్‌లాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు అతను 28 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి మొత్తం 28 వికెట్లు పడగొట్టాడు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తాంబే తన టీ20 కెరీర్‌లో మొదటిసారిగా 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. అది కూడా ప్రపంచ రికార్డు సృష్టిస్తూ కావడం విశేషం. ఈ అద్భుత ప్రదర్శనతో మహేష్ తాంబే క్రికెట్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందాడు.





## ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం

### సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978-79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.

## 95 ఏళ్ల రికార్డు పై కన్నేసిన శుభమన్ గిల్

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రాడ్‌మాన్‌ను అధిగమించే అవకాశం ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది. ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు. శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.



# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! :

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్దకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా






మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# విశ్వంభర ప్రపంచమే వేరట!




గత కొన్ని సినిమాలుగా ఫ్లాపుల్లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ సినిమాతో పాటూ అనీల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157ను కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ముందుగా ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా విశ్వంభర. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ రిలీజైంది. విశ్వంభరపై భారీ అంచనాలు టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు నెగిటివ్ రెస్పాన్స్ రావడంతో చిత్ర యూనిట్ ఆ టీమ్ ను మార్చి కొత్త వారికి వీఎఫ్ఎక్స్ వర్క్ బాధ్యతల్ని అప్పచెప్పింది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఈ సినిమాకు ఎక్కువగా విజువల్ ఎఫెక్ట్స్ అవరసరమవుతుంది. చాలా ఏళ్ల తర్వాత చిరూ నుంచి వస్తున్న సోషియో ఫాంటసీ మూవీ అవడంతో విశ్వంభరపై అందరికీ మంచి అంచనాలున్నాయి. చిరూ సరసన ఐదుగురు భామలు ఇదిలా ఉంటే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ వశిష్ట సినిమాలోని క్యాస్టింగ్ మరియు కొత్త విషయాలను వెల్లడించారు. విశ్వంభర సినిమాలో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారని వశిష్ట కన్ఫర్మ్ చేశారు. అందులో భాగంగానే త్రిష లీడ్ హీరోయిన్ గా నటిస్తుంటే, ఆషికా రంగనాథన్ సెకండ్ హీరోయిన్ గా నటిస్తున్నారని, మిగిలిన ముగ్గురూ కథలో భాగంగా కనిపిస్తారని, ఆ ఐదుగురు హీరోయిన్లూ సినిమాకు చాలా కొత్తదనాన్ని తీసుకొస్తారని వశిష్ట చెప్పారు. అందుకే అవతార్ తో పోలిక అయితే విశ్వంభర సినిమాను అవతార్ తో పోలుస్తున్న విషయంపై కూడా డైరెక్టర్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. సినిమాలో విజువల్స్ ఆ కామెంట్స్ కు కారణమై ఉంటాయని, కానీ విశ్వంభర కథ, ఆ సినిమా కోసం తాను సృష్టించిన ప్రపంచం మొత్తం వేరే అని స్పష్టం చేశారు. విశ్వంభర రిలీజ్ ఆలస్యమవడానికి కారణం విజువల్స్ ఎఫెక్ట్స్ వర్క్సేనని ఆయన పేర్కొన్నారు. మెగా157కు పూర్తి భిన్నంగా.. అనిల్ రావిపూడితో మెగాస్టార్ చేస్తున్న మెగా157 కథకు, విశ్వంభర సినిమా చాలా భిన్నంగా ఉంటుందని, తాము తీసిన సినిమాపై తాను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నామని, ఎక్కడా ఎలాంటి ప్రెజర్ ఫీలవడం లేదని వశిష్ట చెప్పారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న విశ్వంభరకు పోస్ట్ ప్రొడక్షన్ అయిపోయి, వీఎఫ్ఎక్స్ తనకు నచ్చితే అప్పుడే సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నట్టు వశిష్ట తెలిపారు. ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే.



# నిధి మరో పాన్ ఇండియా జాక్ పాట్..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కెరీర్ టాలీవుడ్ మళ్లీ ట్రాక్ ఎక్కేసింది. తెలుగులో మొదటి రెండు సినిమాలు అక్కినేని హీరోలతో చేసి డిజప్పాయింట్ చేసిన అమ్మడు పూరీ డైరెక్షన్ లో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి అదరగొట్టేసింది. ఐతే ఆ తర్వాత తెలుగు సినిమాలు కాకుండా తమిళ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేసింది. మళ్లీ హరి హర వీరమల్లు, రాజా సాబ్ తో తెలుగులో సందడి చేస్తుంది. సినిమాల కన్నా సినిమా రిలీజ్ టైం లో హీరోయిన్స్ చేసే సపోర్ట్ ఎక్కువ కనబడుతుంది. నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్.. వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది. అందుకే నిధిని మళ్లీ మళ్లీ చూడాలని ఉందని తెలుగు ఆడియన్స్ అంటున్నారు. ఈ క్రమంలోనే అమ్మడు ఒక పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. నిధి ఇప్పటికే ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కూడా అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చేలా ఉంది. నెక్స్ట్ నిధి మరో స్టార్ సినిమా అది కూడా పాన్ ఇండియా బొమ్మ లో అవకాశం అందుకుందట. నిజంగానే అది నిధికి జాక్ పాట్ అని చెప్పొచ్చు. అందులో సోలో హీరోయిన్ గా నిధికి ఆఫర్ వచ్చిందట. అది నిజంగానే అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. నిధి అగర్వాల్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగులో అదరగొట్టేలా ఉంది. హరి హర వీరమల్లు వల్ల లాభపడ్డ నిధి.. నిధి అగర్వాల్ ఫ్యాన్స్ కి ఈ ఆఫర్లు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఇంతకీ నిధిని ఓకే చేసిన పాన్ ఇండియా సినిమా ఏంటి.. ఆ స్టార్ హీరో ఎవరన్న డీటైల్స్ త్వరలో తెలుస్తాయి. హరి హర వీరమల్లు వల్ల లాభపడిన వారిలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలో ఆమె రోల్ చాలా తక్కువే సేపు ఉన్నా కూడా అంతకు తగిన ఇంపాక్ట్ చూపించింది. ఐతే వీరమల్లు క్రేజ్ ఆఫ్ స్క్రీన్ పై నిధి ఇమేజ్ ని పెంచింది. ఒక్కసారిగా నిధి గురించి సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. సో నిధి ఈ జోష్ రాజా సాబ్ కి కూడా కొనసాగిస్తే మాత్రం తెలుగు ఆడియన్స్ ఆమెను టాప్ లెవెల్ కి తీసుకెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.




# మత్స్య కన్యగా ఫరియా అబ్దుల్లా.. చీరలో చిలిపితనం!



టాలీవుడ్‌కి జాతిరత్నాలు వంటి బ్లాక్‌బస్టర్ మూవీ ద్వారా పరిచయమైన ఫరియా అబ్దుల్లా, మొదటి సినిమా నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంది. కేవలం హాస్య భరిత పాత్రలకే కాదు, ఫ్యాషన్, గ్లామర్ విభాగాల్లోనూ ఆమె తనదైన స్టయిల్‌తో చూపిస్తోంది. తాజాగా ఫరియా షేర్ చేసిన చీరలోని గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ట్రాన్స్‌పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. "మత్స్యకన్య వైబ్స్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే, ఆమె ఈ లుక్‌లో ఒక అందమైన జలకన్యలా మెరిసిపోతోంది. చీరతోపాటు స్లీవ్‌లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్‌ని మరింత హైలైట్ చేశాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన పోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. ఫరియా అబ్దుల్లా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్, మరియు కమెడియన్ టైమింగ్ కారణంగా ప్రేక్షకుల్లో ఓ స్థిరమైన క్రేజ్‌ను నిలుపుకుంటోంది. ఇటీవల కొన్ని ఓటీటీ ప్రాజెక్టుల్లోనూ కనిపించిన ఫరియా, కథల ఎంపికలో తనదైన దృష్టిని చూపుతోంది. ఫరియా కెరీర్‌కి ఈ ఫోటోషూట్స్ ఓ వెరైటీ అడ్డా లాగా మారుతున్నాయి. గ్లామరస్ లుక్స్‌తో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌లలోనూ ఆమె కనిపిస్తూ, తనలోని గ్లామర్‌కి కొత్తగా నిర్వచనం ఇస్తోంది. ఒక క్రేజీ సీక్వెల్ లో నటిస్తుందన్న వార్తలు ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

# చీరకట్టులో అనసూయ.. స్టన్నింగ్ స్టిల్స్!

టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ఇప్పుడు మరోసారి తన ట్రెడిషనల్ లుక్స్‌తో ఎట్రాక్ట్ చేసింది. బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ చీరకట్టులో అనసూయ పోస్ట్ చేసిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మురారి చెప్పమ్మ పాటను బ్యాక్‌డ్రాప్ మ్యూజిక్‌గా ఎంచుకుని పోస్ట్ చేసిన ఈ ఫోటోలు ఆమె అందం, ఎమోషన్, క్లాస్‌ను బాగా చూపిస్తున్నాయి. వింటేజ్ అండ్ ట్రెడిషనల్ లుక్ మిక్స్ లో కనిపించే ఈ చీర అనసూయ అందాన్ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, జుమ్కాలు, గాజుల హంగు ఇవన్నీ ఆమె లుక్‌ని మరింత రిచ్‌గా మార్చాయి. ఎక్స్‌ప్రెషన్ నుంచి ఎలిగెన్స్ వరకూ, అనసూయ తన స్టన్నింగ్ స్టైలింగ్‌తో మరోసారి ప్రూవ్ చేసింది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మొదట టీవీ యాంకర్‌గా పాపులర్ అయినా, తర్వాత జబర్దస్త్ షోతో ఓ భారీ క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత సోగ్గాడే చిన్నినాయన, రంగస్థలం, పుష్ప వంటి సినిమాల్లో నటించి వెండితెరపైనా ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర ద్వారా



ఆమెకి వచ్చిన గుర్తింపు ఇప్పుడు కూడా చర్చలో ఉంటుంది. తాజాగా అనసూయ వెబ్‌సిరీస్‌లలో కూడా కనిపిస్తూ నటనకు విభిన్న రంగులు జోడిస్తోంది. ఆమె సెలెక్ట్ చేసుకునే పాత్రలు, సోషల్ మీడియాలో ఉండే యాక్టివ్ నేచర్, మరియు స్టైలిష్ ఫొటోషూట్లు ఆమెను కంటెంట్ క్రియేటర్లకు, ఫ్యాషన్ ఫాలోవర్లకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుపుతున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన ఫోటోషూట్లు ప్రతి ఒక్కటీ ప్రత్యేకతను చూపించడంలో విజయవంతం అయ్యాయి. ఈ ట్రెడిషనల్ లుక్‌లో అనసూయ అందం మాత్రమే కాదు, ఆమె ఫొటోషూట్స్ కూడా స్పెషల్ గా నిలుస్తున్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**